

స్వాధీనం చేసుకున్న గుడుంబా, నిందితుల అరెస్టు చూపుతున్న పోలీసులు

## 150 లీటర్ల గుడుంబా స్వాధీనం.. ఆరుగురి అరెస్టు

ఆత్మకూరు, నవంబర్ 22 : పెంచికలపేట గ్రామ శివారులో 150 లీటర్ల గుడంబా స్వాధీనం చేసుకున్నామని సీఐ రవిరాజ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గుడంబా నిల్వ చేసిన ప్రాంతంపై దాడులు చేసి పట్టుకున్నామన్నారు. నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన ఎస్లావత్ సక్రు, ఎస్లావత్ కోమల, ఆత్మకూరు మండలం పెంచికల్‌పేట గ్రామానికి చెందిన రాధారపు చుక్కయ్య, రాధారపు బాపు, రాధారపు రాధ, రాధారపు మార్తను అరెస్టు చేశామన్నారు. దాడుల్లో ఎస్సై రాజేశ్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, ఖలీం, హోంగార్డు కర్ణాకర్ పాల్గొన్నారు.

## పీజీ సీట్లకు స్పాట్ అడ్మిషన్

నయింనగర్, నవంబర్ 22 : వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ డిగ్రీ, పీజీ(స్వయంప్రతిపత్తి)కళాశాలలో పీజీ కోర్సుల్లో ఈ నెల 24న స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయని ప్రిన్సిపాల్ చంద్రమౌళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు సీపీజీఈటీ-2023 అర్హత సాధించి ఉండాలని, డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. స్పాట్ అడ్మిషన్ పొందిన అభ్యర్థి కోర్సు ఫీజు మొత్తాన్ని చెల్లించాలని, ఏంఏ తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎంకాం, ఎమ్మెస్సీ, బాటనీ, జువాలజీ, మైక్రో బయాలజీ అడ్మిషన్ పొందే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు.

# గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

- తండాలను జీపీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే..
- కాంగ్రెస్ నేతల మాయమాటలను నమ్మొద్దు
- నా గెలుపులో మీదే కీలకపాత్ర
- గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి
- దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి : మంత్రి సత్యవతిరాథోడ్



ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతిని సత్కరిస్తున్న గిరిజన ప్రజాప్రతినిధులు, నాయకులు

తొర్రూరు, నవంబర్ 22 : మా తండాల్లో మా రాజ్యం నినాదాన్ని గౌరవాన్ని ఇస్తూ సీఎం కేసీఆర్ తండాలను జీపీలుగా ఏర్పాటు చేసి రాజ్యాధికారాన్ని కల్పించారని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ అన్నారు. దయాకర్‌రావుకు మద్దతుగా బుధవారం తొర్రూరులో నిర్వహించిన తొర్రూరు, పెద్దవంగర, రాయపర్తి మండలాల గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. తెలంగాణకు ముందు తండాల పరిస్థితి ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో బేరీజు వేసుకోవాలన్నారు. నాడు కాలిబాటన వెళ్లాలనుకున్న కష్టాలు పడే పరిస్థితి, గొంతు తడుపుకోవడానికి తాగునీటికి తండ్లాట ఉండేదని, ఇప్పుడు తండాలకు పక్కా రోడ్లు, మురుగు కాల్వలు, వీధి దీపాలు, ఇంటింటికీ నల్లాలు వేయించామన్నారు. విద్య, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతో ఉన్నత కొలువుల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. ఆనాడు కరెంటు, సాగునీరు లేక నానా ఇబ్బందులు పడ్డారని, పంటకు పెట్టుబడులు, విత్తనాలు లభించక, మద్దతు ధరలు లేక దుర్భర జీవితాలు గడిపిన రోజులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండేవన్నారు. నేడు రైతుబంధు, సాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్‌తో పంటలు పండుతున్నాయని వివరించారు. 2009 కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో తండాలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారని తెలిపారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి..

ప్రతి తండా నుంచి 50 మందికి ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎర్రబెల్లి తెలిపారు. 10వ తరగతి చదివిన మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించి, వారికి టెక్స్‌టైల్ పార్కుల్లో ఉద్యోగాలు ఇప్పించే బాధ్యతను తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ నాయకులు ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. మీరే నా బలం.. మీరిచ్చే ఆశీర్వదమే తనకు కొండంత ధైర్యం అని దయాకర్‌రావు చెప్పారు. కరోనా కాలంలో అందరికీ అండగా ఉన్నానని, అప్పుడు ఈ ఝాన్సీరెడ్డి, యశస్వినిరెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తన కోసం గిరిజనులంతా కలిసి పని చేయాలని, మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే గిరిజనబంధును అమలు చేస్తామని తెలిపారు. తెల్లరేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, పేద మహిళలకు రూ.3 వేల భృతి, రూ.400కే వంట గ్యాస్ సిలిండర్, రూ.5లక్షల వ్యక్తిగత బీమా, రైతుబంధు ఎకరానికి రూ.16 వేలకు పెంచబోతున్నామని చెప్పారు. మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. మనమంతా సేవాలాల్, కొమురంభీం వారసులమని, ప్రజల కోసం పని చేసే దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ వారు మధ్యలో వచ్చారు.. ఎన్నికలు కాగానే వెళ్లిపోతారని ఆమె తెలిపారు. అనంతరం మంత్రులను గిరిజనులు సత్కరించారు. ధరావత్ రాజేశ్‌నాయక్, గాంధీనాయక్, కాలునాయక్, నెహ్రూనాయక్, నర్సింహానాయక్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనానికి తరలిన పద్మశాలీలు

హనుమకొండ సిటీ, నవంబర్ 22 : విష్ణుప్రియ గార్డెన్‌లో బుధవారం జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి 4వ డివిజన్ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో సంఘం అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు, ప్రధాన కార్యదర్శి గుర్రపు రమేశ్, కోశాధికారి నరెడ్ల మహేందర్, గౌరవాధ్యక్షుడు కుమారస్వామి, ఉపాధ్యక్షుడు నరేందర్ బాబు, రమేశ్, సారంగపాణి, రాజ్‌కుమార్, మహేందర్, జ్యోతి, శేషమ్మ, అరుణ, రాధ, శిరిష, చంద్రకళ, రజిత, భాగ్యలక్ష్మి, భారతి పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : టీఎస్ లాసెట్, పీజీఎల్‌సెట్-2023 అర్హతసాధించిన అభ్యర్థులకు 3/5 సంవత్సరాల 'లా' కోర్సుల్లో ప్రవేశానికి ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదర్శ లా కాలేజీ కరస్పాండెంట్ బూర విద్యాసాగర్‌గౌడ్ తెలిపారు. http://lawcetadm.tsche.ac.in లేదా http://lawcet.tsche.ac.in రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ రూ.500, మిగిలిన విద్యార్థులు రూ.800 చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఒరిజినల్ కుల ధ్రువీకరణ పత్రాన్ని అప్‌లోడ్ చేయాలని, ఈడబ్ల్యూఎస్ క్లెయిమ్ చేసే అభ్యర్థులు 2023-24 సంవత్సరానికి చెల్లుబాటు అయ్యే సర్టిఫికెట్‌ను సమర్పించాలన్నారు. మేనేజ్‌మెంట్ సీట్ల కోసం నేరుగా సంప్రదించాలని కోరారు.

## 'నల్లింకు పెన్ను' పుస్తకావిష్కరణ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : కాకతీయ విశ్వవిద్యాలయ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ 7వ సెమిస్టర్ విద్యార్థి సభావట్ హథీరాం రచించిన 'నల్లింకు పెన్ను' పుస్తకాన్ని కేయూలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్, వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేశ్, కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, శోభా రమేశ్, భూక్యా ప్రవీణ్, కెమిస్ట్రీ విభాగ అధిపతి ఆచార్య సవితా జ్యోత్స్న, డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్ వాసుదేవారెడ్డి పాల్గొనగా అమృత్ రాజు అధ్యక్షత వహించారు.



కేయూలో జరిగిన పుస్తకావిష్కరణలో వేణుగోపాల్, వీసీ రమేశ్




గంగదేవిపల్లి జీపీ కార్యాలయం వద్ద ఏపీ ప్రతినిధులతో శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి

## గంగదేవిపల్లిని సందర్శించిన ఏపీ ప్రతినిధులు

గీసుగొండ, నవంబర్ 22 : జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని బుధవారం బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏపీలోని బాపట్ల జిల్లా కొండుబొట్లవారిపాలెం మండలం కొత్త కంకటపాలెం, వేదల్లపల్లి గ్రామాల అభివృద్ధి కమిటీ సభ్యులు సందర్శించారు. గ్రామంలో తిరిగి అభివృద్ధిని పరిశీలించారు. ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధిపై శిక్షణ మేనేజర్ కూసం రాజమౌళి వారికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసిందని చెప్పారు. రీసోర్స్ పర్సన్ సరోజన పాల్గొన్నారు.

## నిర్ణీత పరీక్ష ఫీజే వసూలు చేయాలి

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 22 : విద్యార్థుల నుంచి కేయూ పరీక్షల విభాగం నిర్దేశించిన పరీక్ష ఫీజు మాత్రమే వసూలు చేయాలని పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మల్లారెడ్డి అన్నారు. కళాశాలల యాజమాన్యం యూనివర్సిటీ ఫీజు నోటిఫికేషన్‌ను విధిగా నోటీసు బోర్డులో ఉంచాలన్నారు.

## కొనసాగుతున్న హోం ఓటింగ్

హనుమకొండ, నవంబర్ 22 : హనుమకొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల్లో హోం ఓటింగ్ కొనసాగుతున్నది. పశ్చిమలో 353 మంది, పరకాల నియోజకవర్గంలో 302 మంది ఓటర్లు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. కాగా, పశ్చిమలో ఇప్పటివరకు 332 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా హోం ఓటింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకోగా, పరకాలలో 248 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. కాగా, పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న హోమ్ ఓటింగ్‌ను రిటర్నింగ్ అధికారి, హనుమకొండ ఆర్డీవో రమేశ్ పరిశీలించారు. హనుమకొండలోని వినాయక నగర్‌లో చేపట్టిన హోం ఓటింగ్ ప్రక్రియను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జోసెఫ్, రూట్ అధికారి దీపక్ పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452


★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

బిజినెస్ ఆఫర్



★ నో రిస్క్ మీ పెట్టుబడికి 10% ఆదాయం ప్రతి రోజు పొందండి (డైలీ సేల్స్ ప్రోడక్ట్) వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్ వ్యాపారం కొరకు 2 లక్షలు ఇన్వెస్ట్ చేయువారు సంప్రదించండి. ల్యాండ్ పేపర్లు సెక్యూరిటి ఇవ్వబడును. సెల్: 8143909459
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA: 9182777563, 9182777618, 9182777213
WARANAGAL: 9182777556, 9182777557, 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565